క్లుప్తంగా

శివాలయ దర్వాజ పూజలు



పూజలు చేస్తున్న మహిళలు

మునగాల : మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడెం శివారులో శివాలయం నిర్మాణంలో భాగంగా బుధవారం దర్వాజ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మునగాల : మండలంలోని రేపాల విద్యుత్ స్టేషన్ పరిధిలో గల అన్ని ఫీడర్లలో మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల ట్రాన్స్‌కో ఏఈ వికాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ



గొడుగులు పంపిణీ చేస్తున్న ఓపెన్ ఐస్ సొసైటీ సభ్యులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని వీధుల వెంట చిరు వ్యా పారం చేసుకుంటున్న ఐదుగురికి ఎండ, వాన నుంచి రక్షణ కోసం ఓపెన్ ఐస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం గొడుగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి సులువ శ్రీను, సభ్యులు వి.కృష్ణ, కె.లక్ష్మణ్, పి.శివశంకర్, కె.సంపత్‌కుమార్, డి.రమేష్, కె.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

డీజే వాహనం సీజ్

నేరేడుచర్ల: నేరేడుచర్లలోని రామాపురం రోడ్డులో మంగళవారం రాత్రి డీజే వాహనాన్ని పోలీసులు సీజ్ చేశారు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అధిక సౌండ్‌తో డీజే నడిపిస్తుండడంతో వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు డ్రైవర్, వాహన యాజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రవీందర్ పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ప్రజలకు ఇబ్బంది కలిగించేలా డీజేలను నడిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

యోగాతో ఆరోగ్యం



పీహెచ్‌సీ ఆవరణలో మొక్క నాటుతున్న వైద్యాధికారి రవీందర్, తదితరులు

మునగాల : తనువు, మనసు, ఆత్మను ఏకం చేసే ఏకైక సాధనం యోగా అని, ప్రతిఒక్కరూ యోగా చేసి ఆరోగ్యం కాపాడుకోవాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.రవీందర్ అన్నారు. ఈనెల 24న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో యోగా శిక్షకురాలు చెవుల భవానితో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. పీహెచ్‌సీ కృష్ణవేణి, వైద్య సిబ్బంది, ఆశవర్కర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.


చికిత్స పొందుతూ విద్యుత్ ఉద్యోగి మృతి



షేక్ సైదా (ఫైల్)

పాలకవీడు : రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యుత్ ఉద్యోగి చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. మండలంలోని జాన్‌పహాడ్ గ్రామానికి చెందిన షేక్ సైదా (42) విద్యుత్ శాఖలో లైన్‌మెన్ కింద ఆర్టిజన్‌గా పనిచేస్తున్నాడు. విధుల్లో భాగంగా మంగళవారం తన ద్విచక్రవాహనంపై పాలకవీడు వెళ్లాడు. అక్కడి నుంచి స్వగ్రామానికి తిరిగి వస్తుండగా బెట్టగూడెం వద్ద గేదెలు అడ్డు రావడంతో అదుపుతప్పి కిందపడి తీవ్ర గాయాలపాలయ్యాడు. చికిత్స నిమిత్తం అతన్ని హైదరాబాద్‌కు తరలించారు. బుధవారం చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

పోస్టాఫీస్ భవనం ప్రారంభం



భవనాన్ని ప్రారంభిస్తున్న గ్రామపెద్దలు

చిలుకూరు : మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో పెన్షన్‌దారులు, గ్రామస్తుల సహకారంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి రెడ్డిమల్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పోస్టాఫీస్ భవనాన్ని బుధవారం పోస్టుమాస్టర్ పెండెం శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నూతన పోస్టాఫీస్ భవనం నిర్మించుకోవడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వాననీరు పారే దారేదీ?

మేళ్లచెరువు : చిన్నపాటి వాన జల్లులకే మేళ్లచెరువు మండల కేంద్రంలోని రహదారులపై నీరు నిలుస్తోంది. దీంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలోని హుజూర్‌నగర్ క్రాస్ రోడ్డులో ఇటీవల రోడ్డు వెడల్పు చేశారు. కానీ దుకాణదారులు రోడ్డు ఇరుపక్కల రోడ్డు అంచు వరకు మట్టి పోయడంతో చిన్నపాటి వాన కురిసినా నీరు అక్కడే నిలిచి కాలువను తలపిస్తోంది. సంబంధిత అధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించి వర్షపు నీరు నిలవకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



హుజూర్‌నగర్ క్రాస్ రోడ్డులో నిలిచిన వాననీరు (ఫైల్)

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

మునగాల : మండలంలోని రేపాల గ్రామ శివారులో గల శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపంలో విద్యుత్ తీగలపై ఇటీవల చెట్ల కొమ్మలు విరిగిపడి కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. మొద్దులచెరువు– మోతె వెళ్లే రోడ్డు పక్కన ఈ విద్యుత్ తీగలు వేలాడుతూ చేతికి అందే ఎత్తులో ఉండడంతో పరిసర ప్రాంత ప్రజలు, ప్రయాణికులు, పాదాచారులు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత శాఖ స్పందించి చెట్లకొమ్మలను తొలగించి వేలాడుతున్న తీగలను సరిచేయాలని రేపాలకు చెందిన డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు తుమ్మ సతీష్ బుధవారం కోరారు.



రేపాలలో చేతికి అందే ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలు

మరోసారి నిలిచిన డొంక దారి సర్వే

చిలుకూరు : మండలంలోని జానకీనగర్ గ్రామంలో వివాదాస్పదంగా మారిన డొంక దారి భూమి సర్వే మరోసారి ఆగింది. రైతులకు ముందస్తుగా నోటీసులు జారీ చేసిన రెవెన్యూ అధికారులు బుధవారం పోలీస్ బందోబస్తుతో డొంక దారి సర్వే చేసేందుకు సంబంధిత భూమి వద్దకు వచ్చారు. డొంక దారి భూమికి సంబంధించి రైతులు రెండు వర్గాలుగా ఉండడంతో అధికారులు వారితో మాట్లాడారు. కానీ ఇరు వర్గాల రైతుల మధ్య సమన్వయం లేకపోవడంతో అధికారులు సర్వేను నిలిపివేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ.. గ్రామంలో 327 సర్వే నంబర్‌లో ఉన్నది పట్టా భూమి అని, పట్టాదారుల అనుమతి లేకుండా సర్వే చేసి డొంక దారి ఏర్పాటు చేయలేమని చెప్పారు. డొంక దారిపై మరోసారి విచారణ జరిపి సర్వే చేస్తామని తెలిపారు. అయితే సర్వే చేసి డొంక దారి తీయాలని రెండు వర్గాల రైతులు కోరుతున్నారు.



సర్వేకు వచ్చిన అధికారులతో వాగ్వాదం చేస్తున్న రైతులు

కాగా, గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చిలుకూరు ఎస్‌ఐ సురభి రాంబాబుగౌడ్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ధృవకుమార్, డీఐఓ మంచ్యా నాయర్, మండల సర్వేయర్ నాగార్జున్‌రెడ్డి, ఆర్ఐలు శ్వేత, మంత్రిప్రగడ సీతారామచందర్‌రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభ అవార్డుల పంపిణీ

కోదాడ : కోదాడ నియోజకవర్గంతో పాటు మేళ్లచెరువు మండలాల్లో 10వ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు కోదాడకు చెందిన విజయీభవ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం కోదాడలో జరిగిన కార్యక్రమంలో సినీనటుడు సుమన్ చేతుల మీదుగా ప్రతిభ అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారావు, సత్యబాబు, చెన్నకేశవరావు, సత్యనారాయణ, నిర్వాహకులు రాజశేఖర్, ప్రవీణ, లోకేష్, సురేంద్రబాబు, గీత, మాధవి పాల్గొన్నారు.

రామాపురం విద్యార్థికి..

నడిగూడెం : మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన చింతలపాటి యల్లేశ్వరరావు, ప్రసన్న లక్ష్మి దంపతుల కూతురు పూజిత ఇటీవల 10వ తరగతి పరీక్షలలో స్కూల్ టాపర్‌గా నిలిచింది. దీంతో బుధవారం కోదాడలో సినీ హీరో సుమన్ చేతుల మీదుగా ఉత్తమ విద్యార్థి పురస్కారం అందుకుంది. ఈ సందర్భంగా పూజితను పలువురు అభినందించారు.



నడిగూడెం : సినీ హీరో సుమన్ చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న పూజిత

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నడిగూడెం : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 2007– 08 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు బుధవారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. పాఠశాలలో చదువుకున్న నాటి రోజులను స్మరించుకున్నారు. అనంతరం నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అరుణ, రమణమ్మ, చాంప్ల, నెహ్రూ, కరుణాకర్‌రెడ్డి, నూర్జహాన్, రాంబాబు, ఎస్ఎన్.మూర్తి, సుధాకర్, కోటయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్‌టీ రామారావుకు ఘన నివాళి

నేరేడుచర్ల : టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు జయంతిని బుధవారం నేరేడుచర్లలో కమ్మ సంఘం, ఎన్‌టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, ఎన్‌టీఆర్ అభిమానులు చావా వీరభద్రరావు, కొణతం ఆదిరెడ్డి, తాటికొండ శ్రీరామ్‌రెడ్డి, కొదమగుండ్ల నగేష్, సుబ్బారావు, మోహన్‌రావు, కిశోర్, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, నాగభూషణం, కిరణ్, సురేష్, చిన్నయ్య, రవి, సైదయ్య, బాలకృష్ణ, రోశయ్య, రాజేష్‌కుమార్, నరేందర్‌రెడ్డి, జగతయ్య, అంకయ్య, సుబ్బారావు, పిచ్చిరెడ్డి, నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వర్‌రావు, దీప్లా నాయక్ తదితరులు ఉన్నారు.



ఎన్‌టీఆర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న అభిమానులు, కమ్మం సంఘం నాయికులు

గేదె దవడకు శస్త్రచికిత్స

కోదాడరూరల్: విరిగిన గేదె దవడకు కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య శస్త్రచికిత్స చేసి దాని ప్రాణాలు కాపాడారు. చిలుకూరు మండలం ఆర్లెగూడేనికి చెందిన వెంకటరమణ గేదెను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో దాని కింది దవడతో పాటు దంతాలు విరిగిపోయాయి. దీంతో దానికి మేత మేయడం, నీరు తాగడం కష్టంగా ఉండటంతో సదరు రైతు బుధవారం కోదాడ పశువైద్యశాలకు గేదెను తీసుకొచ్చాడు. గేదెను పరిశీలించిన కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ పెంటయ్య.. కోదాడ పట్టణంలోని మానవుల ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ చంద్రమోహన్, దంత వైద్య నిపుణుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు సహాయంతో గేదె దవడ ఎముకలను, దంతాలను శస్త్రచికిత్స చేశారు. ఈ శస్త్రచికిత్సలో కాపుగల్లు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ సురేంద్ర, సిబ్బంది రాజు, చంద్రకళ, అఖిల్ పాల్గొన్నారు.



గేదెకు శస్త్రచికిత్స చేస్తున్న వైద్య సిబ్బంది

రిక్షాపై పోలీస్‌స్టేషన్‌కు వృద్ధురాలు

- సమస్యను సత్వరం పరిష్కరించిన ఎస్‌ఐ

గరిడేపల్లి : నడవలేని స్థితిలో ఉన్న ఓ వృద్ధురాలు తన సమస్యపై ఫిర్యాదు చేసేందుకు రిక్షాపై పోలీస్‌స్టేషన్ వెళ్లగా స్పందించిన ఎస్‌ఐ వెంటనే సమస్యను పరిష్కరించారు. మండల కేంద్రానికి చెందిన వృద్ధురాలు పిన్నపురెడ్డి రంగమ్మకు చెందిన ఇంటి స్థలంలో తన మనవళ్లు ఇల్లు కట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ వయస్సులో తాను ఆపే ప్రయత్నం చేయలేకపోతున్నానని, తన సమస్యను పరిష్కరించాలంటూ బుధవారం రిక్షాపై ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. నడవలేని స్థితిలో ఉన్న రంగమ్మ రిక్షాపై పోలీస్ స్టేషన్‌కు రావడాన్ని గమనించిన ఎస్‌ఐ నరేష్ ఆమె దగ్గరికి వెళ్లి సమస్య తెలుసుకొని ఫిర్యాదు తీసుకున్నాడు. వృద్ధురాలి ఇంటి స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్న వారిని వెంటనే పోలీస్ స్టేషన్‌కు పిలిపించి మాట్లాడి సమస్యను పరిష్కరించారు. వృద్ధురాలిని ఇబ్బందులకు గురి చేయవద్దని ఆమె మనవళ్లకు, బంధువులకు ఎస్‌ఐ సూచించారు. మళ్లీ ఏదైన సమస్య తలెత్తితే తనకు ఫోన్ చేసి సమాచారం అందించాలని, తాను స్వయంగా వస్తానని ఆమెకు హామీ ఇచ్చారు.



వృద్ధురాలి నుంచి ఫిర్యాదు స్వీకరిస్తున్న ఎస్‌ఐ

రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

- ఆర్డీఓ సూర్యనారాయణ

కోదాడరూరల్ : రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఆర్డీఓ సూర్యనారాయణ దుకాణదారులను హెచ్చరించారు. బుధవారం కోదాడ పట్టణంలోని పలు విత్తన, ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశా రు. ఈ సందర్భంగా దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. అనుమతులు ఉ న్న కంపెనీల విత్తనాలను మాత్రమే విక్రయించాలని దుకాణాల డీలర్లకు సూచించారు. ఆయన వెంట ఎంఏఓ పాలెం రజిని, తహసీల్దార్ వాజిద్ అలీ ఉన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్

మునగాల : రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని మునగాల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి.రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని పలు ఎరువులు, విత్తనాల విక్రయ కేంద్రాలను ఆయన స్థానిక మండల వ్యవసాయ అధికారి బుంగా రాజు, ఎస్‌ఐ బి.ప్రవీణ్‌కుమార్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా దుకాణాలలోని విత్తనాల స్టాక్‌తో పాటు విత్తనాల కంపెనీలు, రకాలు, స్టాక్ రిజిస్టర్, బిల్ పుస్తకాలు, సర్టిఫికెట్లు, లైసెన్సులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రైతాంగానికి నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో డీలర్లు అన్నెం రామిరెడ్డి, చలసాని ప్రసాద్, యుగందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కోదాడరూరల్ : విత్తన దుకాణాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ

లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే కొనాలి

నేరేడుచర్ల : లైసెన్స్ పొందిన ఎరువుల దుకాణాల్లోనే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని నేరేడుచర్ల తహసీల్దార్ సురిగి సైదులు, ఎస్‌ఐ రవీందర్, వ్యవసాయ శాఖ అధికారి జావేద్ అన్నారు. బుధవారం నేరేడుచర్లలోని జయలక్ష్మి ఫర్టిలైజర్ దుకాణాన్ని వారు ఆకస్మికంగా తనిఖీ చేసి దుకాణంలోని ఎరువుల స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు.



మునగాలలో ఫర్టిలైజర్ దుకాణంలో విత్తనాలను తనిఖీ చేస్తున్న సీఐ, తదితరులు

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

పాలకవీడు : నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేక అధికారి శంకర్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని విత్తనాల దుకాణాల్లో ఎంపీడీఓ లక్ష్మి, ఎస్‌ఐ. లక్ష్మీనర్సయ్య, మండల వ్యవసాయ అధికారిణి కల్యాణచక్రవర్తితో కలిసి తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వానాకాలం సీజన్‌లో రైతులు నాణ్యమైన పత్తి, మిరపతో పాటు వరి విత్తనాల వంగడాలు అందించాలన్నారు. సిబ్బంది ఉన్నారు.

న్యాయవాదిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

కోదాడరూరల్ : తుంగతుర్తి బార్ అసోసియేషన్ సభ్యుడు బాణోతు ప్రతాప్, అతని తండ్రిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోదాడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు నర్సయ్య కోరారు. న్యాయవాదిపై దాడిని ఖండిస్తూ బుధవారం కోదాడలో విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు వెంకటేశ్వరరావు, రవికుమార్, యశ్వంత్, రామారావు, శ్రీనివాస్, జానీపాషా, వీరభద్రరావు, దావీదు, గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

ములకలపల్లి రాములకు పరామర్శ

మునగాల : మండలంలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు సతీమణి కుమారి మృతి బాధాకరమని కాంగ్రెస్ పార్టీ కోదాడ నియోజకవర్గ నాయకుడు పందిరి నాగిరెడ్డి అన్నారు. బుధవారం కొక్కిరేణిలో కుమారి చిత్రపటం వద్ద ఆయన నివాళులర్పించి రాములును పరామర్శించారు. అనంతరం తిమ్మారెడ్డిగూడెంలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సారెడ్డి లింగారెడ్డిని ఆయన పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గంధం సైదులు, టి.వీరరాఘవరెడ్డి, సీపీఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, ఎమ్మెస్ విద్యా సంస్థల చైర్మన్ సేకు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డాక్టర్ పోస్టులను భర్తీచేయాలి

హుజూర్‌నగర్ : హుజుర్‌నగర్ ఏరియా హాస్పిటల్‌లో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన్, పట్టణ కార్యదర్శి మీసాల వీరబాబు కోరారు. బుధవారం డీవైఎఫ్‌ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌ను సందర్శించి పలు సమస్యలను గుర్తించారు. ఆయా సమస్యలను మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఆర్ఎంఓ డాక్టర్ రవికుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ విభాగాల్లో 47 మంది సిబ్బంది తక్కువగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ నాయకులు ఇందిరాల నరేష్, రామాల అనిల్, గొబ్బి అబ్రహం, పి.నరసింహారావు, టి.కిషోర్, ఎస్.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యకు కారణమైన ఇద్దరి రిమాండ్

కోదాడరూరల్: వ్యక్తి ఆత్మహత్యకు కారణమైన ఇద్దరిని కోదాడ పట్టణ పోలీసులు బుధవారం రిమాండ్‌కు తరలించారు. సీఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. కోదాడ పట్టణ పరిధిలోని లక్ష్మీపురానికి చెందిన కొండపల్లి జయంత్ ఈ ఏడాది ఫిబ్రవరి 3న ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన కుమారుడిపై మృతిపై అనుమానం ఉందని మృతుడి తల్లి గాయత్రి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. మృతుడి భార్య శిరీష, అదే కాలనీలో నివాసముంటున్న పేరేల్లి జగన్‌తో వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో జయంత్ మనస్తాపం చెంది ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో మృతుడి భార్యను, ఆమె ప్రియుడు జగన్‌ను కోర్టులో హాజరుపర్చి బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలు పెట్టాలి

మునగాల : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పానుగోటి రంగా కోరారు. బుధవారం మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రంపై నెట్టివేసి తప్పించుకుంటే వేయి మంది బీసీ నేతలతో కలిసి ఆమరణ దీక్షకు పూనుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో బీసీ నాయకులు మొగిలిచర్ల సత్యనారాయణ, రావుల పెంట రాజబాబు, వెంకటేశ్వర్లు, వెంకన్న,గండు నారాయణ, పరుశరాములు, ముత్తయ్య పాల్గొన్నారు.

‘ఉపాధి’ పనులు కల్పించాలని ఆందోళన

మునగాల : మండలంలోని తాడువాయి గ్రామంలో ఉపాధి హామీ పనులు కల్పించాలని పలువురు కూలీలు బుధవారం పని ప్రదేశంలో ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా పలువురు కూలీలు మాట్లాడుతూ.. ఫీల్డ్ అసిస్టెంట్ తమకు సక్రమంగా ఉపాధి పనులు కల్పించడం లేదని ఆరోపించారు. తమకు అనుకూలమైన టీమ్ కూలీలకు మాత్రమే ఫీల్డ్ అసిస్టెంట్ పనులు కల్పిస్తోందని, ప్రశ్నిస్తే తన ఇష్టమంటూ సమాధానం అంటుందని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్నిఎంపీడీఓ దృష్టికి తీసుకెళ్లామని వారు తెలిపారు. ఈ విషయమై ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ బుచ్చమ్మను వివరణ కోరగా గ్రామంలో ప్రతి కూలీకి పనులు కల్పించేలా చర్యలు చేపడుతున్నానని, కావాలనే కొందరు తనపై కక్షగట్టి దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు.



తాడువాయిలో పని ప్రదేశంలో ఆందోళన చేస్తున్న ఉపాధి హామీ కూలీలు

ఆత్మరక్షణకు కరాటే దోహదం



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసిన ట్రాఫిక్ ఎస్‌ఐ మల్లేష్

కోదాడరూరల్ : ఆత్మరక్షణకు కరాటే దోహద పడుతుందని కోదాడ ట్రాఫిక్ ఎస్‌ఐ మల్లేష్ అన్నారు. పట్టణంలోని పెరిక హాస్టల్ భవన్‌లో స్టూడెంట్ కోఫోఖాన్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో నెల రోజులుగా నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కరాటే బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో కోచ్ ఆరె మాధవిలత, విద్యార్థులు ఉన్నారు.

నేరాలకు పాల్పడితే జైలు శిక్ష తప్పదు

మఠంపల్లి : నేరాలకు పాల్పడితే ఎంతటివారికైనా జైలు శిక్ష తప్పదని సీఐ గజ్జె చరమందరాజు అన్నారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి మండలంలోని రఘునాథపాలెంలో నిర్వహించిన పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చట్టాల అమలు, జైలు శిక్షలు, మహిళల రక్షణ, సమాజానికి హానీ కలిగించే దుష్ట శక్తుల పట్ల జాగ్రత్తలు, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల నివారణపై అవగాహన కల్పించారు. యువత సన్మార్గంలో నడవాలన్నారు. కార్యక్రమంలో మఠంపల్లి ఎస్‌ఐ పి.బాబు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మఠంపల్లి : పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ చరమందరాజు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోదాడ రూరల్ సీఐ రజితా రెడ్డి అన్నారు. చింతలపాలెం మండలం పీక్లానాయక్ తండాలో బుధవారం నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు పెట్టి మోసపోవద్దని యువతకు సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు సందీప్ రెడ్డి, పరమేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యువత బాధ్యతాయుతంగా ఉండాలి

మోతె : గ్రామాల్లో యువత బాధ్యతాయుతంగా ఉండాలని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు, జూదానికి దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోతె ఎస్‌ఐ యాదవేందర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కుంటుపడుతున్న విద్యా రంగం

హుజూర్‌నగర్ : రాష్ట్రంలో విద్యా శాఖకు మంత్రి లేకపోవడంతో విద్యా రంగం కుంటుపడుతోందని బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ వచ్చిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. హోంమంత్రి లేకపోవడంతో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని ఆయన ఆరోపించారు.

గౌడ సంఘం అధ్యక్షుడిగా నాగేశ్వరరావు

చిలుకూరు : మండలంలోని పాలెఅన్నారం గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడిగా కొండా నాగేశ్వరరావు నియమితులయ్యారు. గ్రామంలో జరిగిన గౌడ సంఘం సమావేశంలో తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బుధవారం ఆయన విలేకరులకు తెలిపారు.

నియామకపత్రం అందజేత

హుజూర్‌నగర్ : పట్టణంలో బుధవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని మర్రిగూడెం గ్రామ సంఘం అధ్యక్షుడిగా కడియాల అశోక్‌ను నియమిస్తూ నియోజకవర్గ అధ్యక్షుడు డి.శ్రీనివాసరావు నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో మజ్జిగ పంపిణీ

నేరేడుచర్ల : అయ్యప్ప స్వామి జన్మనక్షత్రం సందర్భంగా నేరేడుచర్ల పట్టణంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్పస్వామి గురుస్వాముల సహకారంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నేరేడుచర్ల ఎస్‌ఐ రవీందర్ ప్రారంభించారు. అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర నేత చిన్నపల్లి శ్రీను, అయ్యప్పస్వామి ఆలయ ధర్మకర్త కొణతం కృష్ణారెడ్డి, గురుస్వాములు చిట్యాల శ్రీను, వెంకటేశ్వర్లు, సత్యనారాయణరెడ్డి, కృష్ణ, సైదులు, తదితరులు ఉన్నారు.

వరికొయ్యలకు నిప్పు.. గడ్డివాము దగ్ధం

నడిగూడెం : మండల పరిధిలోని శ్రీరంగాపురంలో బుధవారం గడ్డివాము దగ్ధమైంది. గ్రామంలోని పొలంలో వరి కొయ్యలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో గాలికి మంటలు ఎగసిపడి సమీపంలో ఉన్న కొల్లు గణేష్‌కు చెందిన గడ్డివాముకు అంటుకోవడంతో పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో దాదాపు 300లకు పైగా గడ్డి మోపులు దగ్ధమయ్యాయని, రూ.40 వేలకు పైగా నష్టం జరిగిందని బాధితుడు తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెంలో గల శ్రీసురమాంబిక సమేత కంఠమహేశ్వరస్వామి ఆలయంలో బీఆర్‌ఎస్ నాయకుడు పోలంపల్లి ఆనంద్ బాబుగౌడ్ తన భార్య అరుణ జ్ఞాపకార్థం రూ.30వేలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఆలయ చైర్మన్ నర్సింగ్ సైదులుగౌడ్, వైస్ చైర్మన్ పెండెం వీరస్వామి, ప్రధాన కార్యదర్శి గుండు రాంబాబు, కమిటీ సభ్యులు సైదులు, వెంకన్న, సోమయ్య, రామనాథం, ధనమూర్తి, చిన్న కాశయ్య, నరేష్‌గౌడ్, గురవయ్య, వెంకటేశ్వర్లు, దాత కుటుంబసభ్యులు విజయ, హేమలత తదితరులు పాల్గొన్నారు.